# అంతర్జాతీయ స్థాయికి పెద్దాపురం యువకుడు..

## క్రికెటర్ యశ్వంత్‌కు ఆర్థిక సాయం అందజేసిన బిజెపి నాయకులు



(మన ప్రజాగళం - పరకాల/పెద్దాపురం, మార్చి 30): పరకాల నియోజకవర్గంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడంలో బిజెపి రాష్ట్ర నాయకులు మరియు నియోజకవర్గ అసెంబ్లీ పోటీ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపితమైంది. గీసుగొండ మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన యువ క్రికెటర్ ఎలకటి యశ్వంత్ శ్రీలంకలో జరగనున్న అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌కు ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం యశ్వంత్‌ను ప్రత్యేకంగా అభినందించిన డాక్టర్ పగడాల, అతనికి క్రీడా సామాగ్రి మరియు ప్రయాణ ఖర్చుల నిమిత్తం తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

*గ్రామీణ ప్రతిభకు దక్కిన గౌరవం:*
ఈ సందర్భంగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం అందిస్తే వారు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తారని పేర్కొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన కె బిక్షపతి



జనగామ, మార్చి 30, మన ప్రజాగళం
జిల్లా ఏరియా ఆస్పత్రిలో రక్త నిధి ఏర్పాటు లక్ష్యంగా నర్మట మండలం మలక్పేట్ గ్రామానికి చెందిన కె బిక్షపతి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న కే బిక్షపతి ని మరియు కార్యక్రమానికి పాల్గొన్న సబ్బాని శ్రీధర్ కి ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి ఒక్కరు జనగామ జిల్లా కేంద్రంగా అత్యవసర ఆపరేషన్ నిమిత్తం యాక్సిడెంట్స్ అయినప్పుడు రక్తం అవసరం ఉంటుంది కాబట్టి ఇప్పుడున్న యువత ప్రజలు జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా రక్తం దానం చేసి ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు రక్తదానం చేయండి ప్రాణదాతలు గా నిలవండి

# ఇచ్చిన హామీలు ఏవి?

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం రఘు



(మన ప్రజాగళం - గీసుగొండ): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడంపై నిరసన జ్వాలలు మిన్నంటుతున్నాయి. సోమవారం గీసుగొండలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం రఘు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా, ఉద్యమకారుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.

**అణిచివేతతో ఉద్యమాలను ఆపలేరు:**
తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 'అసెంబ్లీ ముట్టడి'కి పిలుపునిస్తే, ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని, అణిచివేత ధోరణితో ఉద్యమకారుల గొంతు నొక్కలేరని హెచ్చరించారు. స్వరాష్ట్రం కోసం పోరాడిన వారికే నేడు అన్యాయం జరుగుతోందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్రం రఘు హెచ్చరించారు

# తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్



మన ప్రజాగళం జనగామ
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎలక్షన్ మేనిఫెస్టోలో ఉద్యమాకారులకు 250 గజాల స్థలం అందులో ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు అదేవిధంగా పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని హామీలు ఇవ్వడం జరిగింది. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఉద్యమకారుల ఊసు ఎత్తకపోవడంతో ఉద్యమ కార్యచరణ ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా ఇటీవల జరిగినటువంటి పార్లమెంట్ సమావేశాలలో ఉద్యమకారుల సంక్షేమ కోసం ఎటువంటి బిల్లు పెట్టకపోవడం వలన సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చింది. అందులో భాగంగా జనగామ జిల్లా, తెలంగాణ ఉద్యమకారులను జనగామ పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది.

# రాష్ట్ర నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్





(మన ప్రజాగళం , పరకాల మార్చి 30):
తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన శివ ప్రతాప్ శుక్లాని సోమవారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌ఛార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి (మీా రాతీప్త్రశీ, ఐచీదీ) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ గారికి వారు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలపై చర్చ:ఈ భేటీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హనుమకొండ జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న వివిధ సామాజిక మరియు మానవతా సేవా కార్యక్రమాల గురించి డాక్టర్ విజయచందర్ రెడ్డి గవర్నర్ గారికి వివరించారు. రక్తదాన శిబిరాలు, పేదలకు వైద్య సహాయం మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో అందిస్తున్న సేవలను ఆయన ప్రస్తావించారు. రెడ్ క్రాస్ సేవా దృక్పథాన్ని గవర్నర్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు గారు మరియు ఇతర రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు, సరఫరా , విక్రయానికి పాల్పడిన 5 గురు నిందితులకు

# 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

రూ.10,000 జరిమానా విధింపు...
కీలక తీర్పు వెలువరించిన 1వ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి శ్రీ నారాయణ..
గంజాయి పెంపకం, సరఫరా మరియు అమ్మకానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు...
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్..

మన ప్రజాగళం జగిత్యాల జిల్లా ప్రతినిధి.
గంజాయి సాగు, సరఫరా, విక్రయ కార్యకలాపాలకు పాల్పడిన ఐదుగురు నిందితులకు గౌరవ న్యాయస్థానం కఠిన శిక్షను విధించింది. ఈ కేసులో నిందితులపై నమోదైన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన 1వ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ, నిందితులందరినీ దోషులుగా నిర్ధారించి ఒక్కొక్కరికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించారు.

**నిందితుల వివరాలు**
A1: సోయాం రాజు (40 సంవలు), షాయిపూర్ గ్రామం, ఉట్నూర్ మండలం, అదిలాబాద్ జిల్లా A2 పాల రాజ్ కుమార్ (22 సంవలు), ధరూర్ A3: బొమ్మిడి సాయి చంద్ (22 సంవలు), జగిత్యాల A4: బాల నరేష్ (20 సంవలు), ధరూర్ A5: కొలుగురి సాయి సృజన్ (22 సంవలు), ధరూర్ కేసు వివరాల ప్రకారం, ప్రధాన నిందితుడు ూ1 సోయాం రాజు అధిక డబ్బు సంపాదించాలనే ఆశతో తన పత్తి చేనులో గంజాయి మొక్కలు సాగు చేస్తూ, అవసరమైన వారికి ఫోన్ ద్వారా సంప్రదించి స్వయంగా గంజాయి సరఫరా చేసేవాడు. మిగతా నిందితులు ూ2 నుండి ూ5 వరకు స్నేహితులు కాగా, చెడు అలవాట్లకు బానిసై గంజాయి వినియోగం చేసేవారు. వీరు తరచు A1 నుండి గంజాయి కొనుగోలు చేసేవారు.తేదీ 23 డిసెంబర్2022 న నిందితులు గంజాయి కోసం A1 ను సంప్రదించగా, నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతానికి రావాలని సూచించారు. అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద సుమారు 1.25 కిలోల (1250 గ్రాములు) ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.పంచనామా నిర్వహించి గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. విచారణ అనంతరం న్యాయస్థానం పై విధంగా శిక్ష విధించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాల సాగు, సరఫరా, రవాణా మరియు విక్రయం చట్టవిరుద్ధమేకాక సమాజానికి తీవ్రమైన హానిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన మల్యాల ఎస్.ఐ చిరంజీవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ హరీష్, సి.ఎం.ఎస్ కానిస్టేబుళ్లు రాజు నాయక్, కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణపై అవగాహన కార్యక్రమం

మన ప్రజాగళం, జనగామ
తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణపై అవగాహన కార్యక్రమం, రెహమాన్ విద్యా కళాశాల యశ్వంతపూర్,లో నేడు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ నర్సింహా పగుడాల మరియు బృందం హాజరై, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కాలుష్య రకాలు, వాటి ప్రభావాలు మరియు నివారణ చర్యలపై విశదీకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థులు ప్రాజెక్టులు, ఫీల్డ్ విజిట్స్ మరియు ప్రాక్టికల్ కార్యకలాపాల ద్వారా పర్యావరణంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడం మరియు కాలుష్యాన్ని తగ్గించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణంపై బాధ్యతా భావం పెరిగింది.




# ముంబై ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ

మన ప్రజాగళం జనగామ,
దేశంలో కొనసాగుతున్న కులవివక్షతకు వ్యతిరేకంగా పేదవర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని సాధించడం కోసం పీడత వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా దేశవాప్త ఉద్యమాన్ని నిర్మించడం కోసమే ఏప్రిల్ 7న ముంబైలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోనీ స్థానిక భ్రమరాంబ కన్వెన్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, వి హెచ్ పి ఎస్ మరియు అనుబంధ విభాగాల ముఖ్య నాయకుల సమావేశం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... దేశంలో పేద వర్గాల సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయి ఉన్నాయని, కుల వివక్షత, అంతరాల వలన సమాజం మనిషి తత్వాన్ని కోల్పోతుందని గుర్తుచేశారు. దోపిడి పీడన, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల ఆకాంక్షలకు సరికొత్త పోరాట రూపాన్ని ఇచ్చి దేశవ్యాప్తంగా పీడితుల పక్షాన బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని, దేశంలో మిగిలి ఉన్న ప్రజా సమస్యలపైన సరికొత్త పంథాలో ఉద్యమ కార్యాచరణను రూపకల్పన చేసుకునేందుకే ఈ జాతీయ సమావేశం మహారాష్ట్ర ముంబైలో జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా పీడత ప్రజల ఆకాంక్షలు, సామాజిక స్థితిగతులు, ప్రజా సమస్యలపై ఎమ్మార్పీఎస్ తీసుకోవాల్సిన ఉద్యమ ఎజెండాపై మందకృష్ణ మాదిగ గారు జాతీయ కమిటీ సమావేశంలో ఎమ్మార్పీఎస్ కార్యాచరణ ప్రకటిస్తారని తెలియజేశారు. కాబట్టి జాతీయ కమిటీ సమావేశానికి జనగామ జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు ఏప్రిల్ 7న ముంబైకి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి కుమార్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగ, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్,వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోట్ల మహేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదాం మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు శాగంటి చంద్రశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు కాంతి రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

